# మైనార్టీల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి

**• ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ • నియోజకవర్గంలో 40 మందికి మైనార్టీ బంధు చెక్కుల పంపిణీ**



మైనార్టీ బంధు చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, పాల్గొన్న బీఆర్ఎస్ యువజన నాయకుడు జయసింహ



కవాడిగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి/కవాడిగూడ, అక్టోబర్ 4 అన్ని వర్గాల ప్రజలతోపాటు మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన 40 మంది మైనార్టీలకు లక్ష రూపాయల చొప్పున మంజూరైన మైనార్టీ బంధు చెక్కులను బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో వివక్ష చూపకుండా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. మైనార్టీలు వ్యాపారం చేసుకుని ఆర్థికంగా ఎదుగాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మైనార్టీ బంధు తీసుకొచ్చారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నదని పేర్కొన్నారు. గత ఐదేండ్లల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశానని తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, మైనార్టీశాఖ అధికారులు అబ్దుల్ రషీద్, జహీరుద్దీన్, బీఆర్ఎస్ గాంధీనగర్, భోలక్‌పూర్ డివిజన్ల అధ్యక్షులు ఎం.రాకేశ్, వై.శ్రీనివాస్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, జనార్దన్‌గౌడ్, శ్రీధర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, కుమార్, పార్టీ మైనార్టీ నాయకులు రహీం, మహ్మద్ అలీ, జూనేర్‌బాగ్దాది తదితరులు పాల్గొన్నారు.

**కవాడిగూడలో రూ. 1.15 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభం**

నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. ప్రజలు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం కవాడిగూడ డివిజన్ ఉన్నికోటలో రూ.36 లక్షలు, దోమలగూడ గగన్‌మహల్ స్ట్రీట్ నంబర్-10 శివ ప్యాలెస్ రోడ్డులో రూ. 23 లక్షలతో సీసీ రోడ్ల పనులతోపాటు దోమలగూడ ఈ సేవా పార్కులో రూ.30 లక్షల సీడీపీ నిధులతో పార్కులో షెడ్డు, కాంపౌండ్‌వాల్, కనీస సౌకర్యాలు, పురాతన నవశక్తి వ్యాయామశాల భవనం స్థలంలో రూ. 26 లక్షలతో జీప్లస్-1 భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగు నీరు, డ్రైనేజీ పైప్‌లైన్‌లను ఆధునీకరించిన తరువాతనే సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బస్తీలు, కాలనీల్లో సమస్యలను తన దృష్టికి వస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జయసింహ, కవాడిగూడ కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ సాయికృష్ణ, డాక్టర్ సుధాకర్, శ్రీకాంత్, నాయకులు రాంచందర్, రాజశేఖర్ గౌడ్, రాజేవ్, ముచ్చకుర్తి ప్రభాకర్, మధు, ఎం. ప్రభాకర్, వల్లాల రవి యాదవ్, శివ, బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేశ్, పరిమళ్ కుమార్, ప్రభాకర్ గంగపుత్ర, కేశవరాజు, రమేశ్‌గౌడ్, అనిల్, జీహెచ్ఎంసీ డీఈ సన్ని, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్, బస్తీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే**

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం భోలక్‌పూర్‌లోని ఘంటసాల క్రీడా మైదానంలో క్రీడాకారులకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్, బాక్సింగ్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. నియోజక వర్గంలో క్రీడా మైదానాలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు



క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముఠా జయసింహ, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు ఎ. శంకర్ గౌడ్, మైనార్టీ నాయకులు రహీం, షరీఫ్, నాయకులు కళ్యాణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు భోలక్‌పూర్ నేతల కృతజ్ఞతలు**

ఉప్పల్ భగాయత్‌లో గంగపుత్రా సంఘం భవనానాకి భూమి పూజ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహకు భోలక్‌పూర్ గంగ పుత్ర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆ సంఘం అధ్యక్షుడు కేఎం శంకర్, బీఆర్ఎస్ భోలక్‌పూర్ యువజన విభాగం నాయకుడు కేఎం సాయి కిరణ్, నాయకులు అనీష్, కొండల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**• 51 సెంటర్లలో రెండు రోజుల్లో పంపిణీ షురూ**

ముషీరాబాద్, అక్టోబర్ 4: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న బతుమ్మ చీరల పంపిణీకి జీహెచ్ఎంసీ సర్కిల్-15 అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 6 నుంచి 13 వరకు ముషీరాబాద్ నియోజకవర్గంలోని ఆరు మున్సిపల్ డివిజన్లలో బతుమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు.

నియోజకవర్గంలోని మొత్తం 6 డివిజన్లలో 65,646 మంది మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీకిగాను 51 సెంటర్లను ఏర్పాటు చేశారు. వారం రోజుల పాటు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నియోజకవర్గంలోని ఆరు డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు ఐదు నుంచి 9 పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ కొనసాగనుండగా, జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, పలు సంఘాల భవనాల్లో పంపికి ఏర్పాట్లు చేశారు. 18 ఏండ్లు పైబడిన ప్రతి మహిళకు రేషన్ కార్డు(ఫుడ్ సెక్యూరిటీ కార్డు) బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారు. చీరల పంపిణీకి యూసీడీ, పారిశుధ్య విభాగం, ఆస్తి పన్ను, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బందిని నియమించారు. ఒక్కో సెంటర్‌లో ముగ్గురు అధికారులు, ఇద్దరు సహాయకులను నియమించి యూసీడీ ఇన్‌చార్జి, డిప్యూటీ కమిషనర్ల పర్యవేక్షణలో చీరల పంపిణీ జరుగుతుంది. ఒక్కో సెంటర్‌లో



800 నుంచి 1200 మంది మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. వారం రోజుల పాటు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చీరలు పంపిణీ చేయనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు.

**బతుకమ్మ చీరల పంపిణీ కేంద్రాలు..**

**అడిక్‌మెట్ డివిజన్..**

అడిక్‌మెట్ అంబేద్కర్ కమ్యూనిటీహాల్, మేడిబావి బస్తీ కమ్యూనిటీహాల్, జమిస్తాన్‌పూర్ హైస్కూల్, సత్యానగర్ కమ్యూనిటీహాల్(విద్యానగర్), రాంనగర్ ఈసేవా వార్డు ఆఫీసు, వైఎస్ఆర్ పార్కు కమ్యూనిటీహాల్

**ముషీరాబాద్ డివిజన్..**

భారత్ సేవా సమాజ్ కమ్యూనిటీ హాల్, గంగపుత్ర కాలనీ అంగన్‌వాడీ సెంటర్, మోహన్‌నగర్ కమ్యూనిటీ హాల్, ఎంసీహెచ్ కాలనీ కమ్యూనిటీహాల్(పార్శిగుట్ట), బాపూజీనగర్ కమ్యూనిటీహాల్ .

**రాంనగర్ డివిజన్..**

పోచమ్మ టెంపుల్ కమ్యూనిటీ హాల్, హరినగర్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్, జెమిని కాలనీ లైబ్రరీ కామన్ హాల్ రాంనగర్, కాకతీయ హైస్కూల్, చిక్కడపల్లి వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్,సూర్యనగర్, శ్రీరాంనగర్, రాజీవ్‌గాంధీ నగర్ కమ్యూనిటీళ్లు, పాలమూరు బస్తీ కామన్‌హాల్.

**భోలక్‌పూర్ డివిజన్..**

రంగానగర్ గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్, మహాత్మానగర్ కమ్యూనిటీ హాల్, లాల్‌బహుదూర్ శాస్త్రీనగర్ కమ్యూనిటీహాల్, రంగానగర్ కామన్‌హాల్(అంగన్‌వాడి), తాళ్లబస్తీల కమ్యూనిటీ హాళ్లు.

**కవాడిగూడ డివిజన్...**

కుందన్‌బాగ్ కమ్యూనిటీ హాల్ దోమలగూడ, బండమైసమ్మనగర్( ఇందిరాపార్కు), బండనగర్ కమ్యూనిటీ హాల్, దోమలగూడ వార్డు ఆఫీసు, రోటరీ కాలనీ కవాడిగూడ, ముగ్గుబస్తీ కమ్యూనిటీహాల్, కవాడిగూడ హైస్కూల్,

**గాంధీనగర్ డివిజన్..**

అశోక్‌నగర్ లైబ్రరీ, జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్, చిక్కడపల్లి వార్డు ఆఫీసు, వివి గిరినగర్ కమ్యూనిటీ హాల్, వార్డు ఆఫీసు గాంధీనగర్(టీఆర్‌టీ)లో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తారు.

### 'ప్రజా కవిత్వం' గ్రంథావిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి

ముషీరాబాద్, అక్టోబర్ 4: సాహితీ జిగీష సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మి రచించిన 'స్వాతంత్ర్యోత్తర కాలమునందలి ప్రజా కవిత్వం' గ్రంథావిష్కరణ జరిగింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్య అతిథిగా పాల్గొని 'ప్రజా కవిత్వం' గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య టి.గౌరీశంకర్, డాక్టర్ దత్తాత్రేయశర్మ, సాహితీవేత్త పి.సుమతీనరేంద్ర, వెంకటరమణ శర్మ, సాహితీ జిగీష సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు, రఘుశ్రీ, లలితవాణి తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు సన్మానం



ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ చైర్‌పర్సన్ ప్రసన్నరామ్మూర్తి, కార్యదర్శి పద్మజ

చిక్కడపల్లి/కవాడిగూడ, అక్టోబర్4 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయం చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పద్మజ తదితరులు చైర్మన్‌తోపాటు కమిషన్ సభ్యుడు రేణికుంట ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. వారి వెంట తెలంగాణ గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శాగంటి అయోధ్య, హరిబాబు, రామ్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.





అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ మాలల జేఏసీ వైస్ చైర్మన్, ఏఐఎస్ఈఆర్‌పీఎస్ సభ్యులు పరశురామ్(అప్పు) ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన వెంకటేశ్ (ఫైల్)

చిక్కడపల్లి,అక్టోబర్ 4 చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి ఇంట్లో నుంచి వెళ్లి అదృశ్యమయ్యాడు. ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌లింగంపల్లి ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌కు చెందిన బర్తాపురం వెంకటేశ్(28), మమత భార్యభర్తలు. వెంకటేశ్ మద్యానికి బానిసగా మారడంతో కొంతకాలం కిందట ఎర్రగడ్డ దవాఖానలో మానసిక చికిత్స తీసుకున్నాడు. ఆరోగ్యం బాగుపడ్డాక ఇటీవల ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని ఓ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 22న డ్యూటీకి వెళ్లిన వెంకటేశ్ నైట్ డ్యూటీ ముగించుకుని వచ్చాడు. 24న ఉదయం 11 గంటలకు పనిమీద వెళ్తున్నానని చెప్పి వెళ్లిన వెంకటేశ్ తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు అతడి కోసం వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. బుధవారం వెంకటేశ్ భార్య మమత ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.